క్లుప్తంగా

సింగరేణి తహసీల్‌ను సందర్శించిన ఆర్డీఓ

కారేపల్లి: సింగరేణి తహసీల్‌ను ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదులను పరిష్కరించాలని, విధుల పట్ల రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం.. ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఎర్రబోడుకు చెందిన కౌలురైతు నాగేశ్వరరావు కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకొని విచారణ చేపట్టారు.

కల్లూరు ఎస్సై బదిలీ

కల్లూరురూరల్: కల్లూరు ఎస్సైగా గత నెల 27వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన తోట నాగరాజు రైల్వే శాఖకు బదిలీ అయ్యారు. ఇదివరకు ముదిగొండ ఎస్సైగా ఉన్నప్పుడే రైల్వేశాఖ ఎస్సైగా వెళ్లేందుకు ఎంచుకోగా.. శుక్రవారం ఆ శాఖ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈమేరకు పోలీస్‌శాఖ బదిలీ చేసింది. ఆ బాధ్యతలను కల్లూరు ఇన్‌చార్జ్ ఎస్సైగా ఏఎస్సై చారికి బాధ్యతలు అప్పగించారు.

కాంగ్రెస్ పాలనలోనే రైతులకు మేలు

వైరా: కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పాలనలోనే రైతులను సరైన న్యాయం జరుగుతున్నదని కిసాన్ ఖేత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు అన్నారు. శుక్రవారం మండలంలో నిర్వహించిన కిసాన్ ఖేత్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బీడీకే రత్నం, నరసింహారావు, గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాన్ని పరిశీలించిన ఏడీఏ

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడులోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) స్వర్ణ విజయ్‌చంద్ర పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. రైతాంగానికి మెరుగైన సేవలందించాలని ఏఓ సాయిశివ, ఏఈఓ సిందూర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వరరెడ్డి, సీఈఓ కృష్ణ తదితరులున్నారు.

17న సెమీ క్రిస్మస్ వేడుకలు

సత్తుపల్లిటౌన్: ఈ నెల 17వ తేదీన నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన సత్తుపల్లిలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించబడతాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్‌నగర్ క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో నియోజకవర్గ స్థాయి ఎన్‌సీసీ సమావేశంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు పింగళి సామేలు, కె.నాగార్జున, దేవసహాయం, జి.సత్యానందం, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంఈఓకు వినతి

కారేపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా.. సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజుకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నరేంద్ర మాట్లాడుతూ.. ఈ నెల 16, 17వ తేదీల్లో కలెక్టరేట్ ఎదుట 48గంటలు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంగతాయి, స్వరూప, విక్టోరియా, కోటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే వ్యాఖ్యలు గర్హనీయం

సత్తుపల్లిరూరల్: వెలమ సంఘాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ తీవ్రమైన పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సత్తుపల్లి వెలమ సంఘం అధ్యక్షులు దామెర రమేష్, ప్రసాదరావు, కోటగిరి ఆనందగజపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని.. భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రకటన విడుదల చేసిన వారిలో చారుగుండ్ల జయదీప్, బోన రామకృష్ణ, కటికనేని సీతారామారావు ఉన్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలు మృతి

మధిర: మాటూరుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం సూర్యనారాయణ సతీమణి అన్నపూర్ణమ్మ(92) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. మృతదేహాన్ని శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సీపీఎం సీనియర్ నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ప్రపంచ మేధావి.. అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు మండల కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. దళిత కుటుంబంలో పుట్టి ప్రపంచ మేధావిగా ఎదిగి మానవతావాదిగా కులవివక్షణ కోసం పోరాడిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి



వైరాలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మధిర: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లు నందిని విక్రమార్క



ఏన్కూరులో..



చింతకాని: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు



ఎర్రుపాలెంలో..



బోనకల్‌లో..



కారేపల్లిలో..



పెనుబల్లి: వీయంబంజర్‌లో..

రూ.కోట్ల నిధులతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు

కొణిజర్ల: వైరా నియోజకవర్గవ్యాప్తంగా ఏడాది కాలంలో రూ.కోట్ల విలువైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే కాక అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వెల్లడించారు. కొణిజర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన సీసీ, బీటీ రోడ్లు, డ్రెయిన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, సాలెబంజరలో గిరిజనుల భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించేలా ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు చేర్చేలా చేపట్టిన ప్రాజెక్ట్ 80శాతం పూర్తయిందన్నారు. అలాగే, 100 పడకల ఆస్పత్రి భవనాలకు టెండర్లు పూర్తయ్యాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరైందని తెలిపారు. పీఆర్, ఆర్‌అండ్‌బీ నుంచి రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని చెప్పారు. తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్, ఎంపీడీఓ రోజారాణి, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ ఎస్‌వీ.కిషోర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె నారాయణరావుతో పాటు సూరంపల్లి రామారావు, గోసు మధు, కోసూరి శ్రీనివాసరావు, రోశయ్య, పుల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



సింగరాయపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

'ప్రజాపాలన పేరిట ఎమర్జెన్సీ'



కిష్టారంలో బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లిటౌన్: సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లిరూరల్: రాష్ట్రంలో సాగుతున్నది ప్రజాపాలన కాదని.. ఎమర్జెన్సీని తలపించేలా ఉందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. సత్తుపల్లి మండలం కిష్టారంలో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరఫున బీమా చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. అలాగే, అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదైనా చేసిందేమీ లేదని ఆరోపించారు. అంతేకాక ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. మాజీ జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, మాజీ ఎంపీపీ దొడ్డా హైమావతితో పాటు శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మామిళ్లపల్లి కృష్ణయ్య, కొడెమెల అప్పారావు, మొదుగు పుల్లారావు, పాలకుర్తి రాజు, నరేంద్ర, నర్సింహారావు, హరిబాబు, కృష్ణ, భిక్షపతి, వెంకటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు సరికాదు..

సత్తుపల్లిటౌన్/కల్లూరు రూరల్/వేంసూరు/పెనుబల్లి: అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుడపతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తప్పుడు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు పేర్కొన్నారు. సత్తుపల్లిలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాగమయి దయానంద్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివ వేణు, నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, ఎం.డీ.కమల్‌పాషా, ఎస్.కే.నాగుల్‌మీరా, పద్మజ్యోతి, పింగళి సామేలు, గంధ్ర సారధిరెడ్డి, చెన్నారావు, కాంతారావు పాల్గొన్నారు. అలాగే, కల్లూరులో మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వేంసూరులో కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావుతో పాటు పెనుబల్లి మండలం వీఎం బంజర్‌లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాగమయి ఆధ్వర్యాన చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేకే మాజీ ఎమ్మెల్యే సండ్ర విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, కొడవటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, పాట్లపల్లి వెంకటేశ్వరరావు, బుక్కా కృష్ణవేణి, వంగా దామోదర్, పసుమర్తి విశ్వనాథ్, మిట్టపల్లి కిరణ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తల్లాడ: మండలంలోని రైతు వేదికలో వందమంది మహిళలకు రూ.1,10,011,600 విలువగల కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి పంపిణీ చేశారు. బీసీలకు 61, ఎస్టీలకు 12, ఎస్సీలకు 22, ఇతరులు 5 మందికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదింటి మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉటుందన్నారు. అదే విధంగా త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా అందుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ వనజ, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎస్‌ఐ కొండల్‌రావు, డీఈఈ శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

అయ్యప్ప క్షేత్రంలో మల్లు నందిని పూజలు

వైరా: అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని శుక్రవారం వైరాలోని హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైరా అయ్యప్ప స్వామి దేవాలయానికి తమ కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. నిష్టతో దీక్ష చేస్తున్న స్వాములకు అన్నదానం చేసే భాగ్యం కలగడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి రంగా జనార్ధన్, ఫౌండర్ చైర్మన్ పెనుగొండ రామారావు, కొప్పురావూరి కృష్ణమూర్తి, యండ్రపూడి శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న మల్లు నందిని

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

మధిర యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా నవీన్‌రెడ్డి..

మధిర: యూత్ కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అధ్యక్షుడిగా తూమాటి నవీన్‌రెడ్డి ఎన్నిక య్యాడు. శుక్రవారం మధిరలో సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని ఆయనను అభినందించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడారు. గెలుపునకు కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఐదు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



నవీన్‌రెడ్డి

కొణిజర్లలో ముత్తారావు..

కొణిజర్ల: కొణిజర్ల మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొణిజర్లకు చెందిన రెడ్డిబోయిన ముత్తారావు ఎన్నికయ్యాడు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో 12 మంది పోటీపడగా 521 ఓట్లతో ముత్తారావు ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎల్‌డీఎం చైర్మన్ సూరంపల్లి రామారావు అభినందించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ముత్తారావు ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



ముత్తారావు

సత్తుపల్లి అధ్యక్షుడిగా విశ్వనాథ్..

పెనుబల్లి: యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా పెనుబల్లి మండలంలోని కుప్పెనకుంట్లకు చెందిన పసుమర్తి విశ్వనాద్ ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు నిలువగా.. విశ్వనాద్ 6,600 మెజార్టీతో విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.



పుసుమర్తి విశ్వనాథ్

ఎన్నికల హామీలు నెరవేర్చాలి




ర్యాలీలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి

మధిర: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్ సమీపంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు అమలుచేయకుండా విజయోత్సవాలు నిర్వహించడం ప్రజలను మోసం చేయటమేనన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం నుంచి తహసీల్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, నాయకులు సాంబశివరావు, నాగేశ్వరావు, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలపై కళాజాతా

కల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ ఆదేశానుసారం పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కప్పలబంధం, చంద్రుపట్ల, చిన్నకోరుకొండి గ్రామాల్లో కళాజాతా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న మహిళ ఉచిత బస్సు పథకం, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ పథకం, క్వింటా ధాన్యానికి రూ.500ల బోనస్‌తో పాటు ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి విస్తృతంగా కళారూపాలు, పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి చాపలమడుగు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కళాకారులు మునగాల వెంకటరత్నం, బీరెవెల్లి రమణ, కొమ్ము రమేష్, మేడ ముత్తయ్య, బానోత్ రవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సాయుధపోరాట యోధుడు కొమరయ్య

సత్తుపల్లిటౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డా కొమరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో శుక్రవారం దొడ్డా కొమరయ్య చిత్ర పోస్టర్లను ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ చిత్ర నిర్మాతలు ఆవిష్కరించారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చాకలి ఐలమ్మ, జ్యోతిరావుపూలే, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహిమాన్, రాము, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజకుమారి, సలోని, ఝాన్సీరాణి, రెహానా సుల్తాన, నందిని, యామిని, సుమలత, బెల్లండ రాము, మైమూద్, ఇమామ్ పాల్గొన్నారు.

ప్రణాళికాయుతంగా విద్యను అభ్యసించాలి

ఎర్రుపాలెం: విద్యార్థులు ప్రణాళికాయుతంగా విద్యనభ్యసించాలని బనిగండ్లపాడు పీహెచ్‌సీ డాక్టర్ రంజిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలన్నారు. అనంతరం డాక్టర్ రంజిత్‌కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గడ్డమణుగు రామారావు, తదితరులున్నారు.

సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం



తుమ్మలపల్లి ఉన్నత పాఠశాలకు కుర్చీలు అందిస్తున్న దృశ్యం

కొణిజర్ల: పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయమని మండలంలోని తుమ్మలపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వాసిరెడ్డి రాజశేఖర్ అన్నారు. తుమ్మలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు శుక్రవారం పరిశ సీతారత్నం ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అందించిన 15 కుర్చీలను అనమోలు నాగేశ్వరరావు పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో గాయత్రి, సాయిబాబు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం గంగారం దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు పారితోషికం ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయరాజు, కొమ్ము రాజేష్, సురేష్, చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసనాయుడు, రామకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఆర్‌తో తప్పిన ప్రాణాపాయం

మధిర: మధిర పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం సమీపంలో ఒక వ్యక్తి శుక్రవారం అకస్మాత్తుగా కుప్పకూలి పడిపోగా ఫైర్ సిబ్బంది సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు స్థానిక ఎంప్లాయిస్ కాలనీ నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. అగ్నిమాపక కేంద్రం వద్ద పడిపోవడంతో గమనించిన ఫైర్ సిబ్బంది హుటాహుటిన అతనిని ఫైర్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చి సీపీఆర్ చేశారు. వెంటనే ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణకు సమాచారం అందించగా ఆయన అంబులెన్స్ వాహనంలో నాగేశ్వరావును మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

వేంసూరు: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల పట్ల అంగన్‌వాడీ ఆయాలు జాగ్రత్తలు తీసుకోవాలని సీడీపీఓ కనకదుర్గ అన్నారు. శుక్రవారం వేంసూరు రైతు వేదికలో జరిగిన అంగన్‌వాడీ ఆయాల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రంలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు భవాని, కమల, ఆయాలు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభను జయప్రదం చేయండి

వైరారూరల్: ఈ నెల 11నుంచి కొణిజర్లలోని సింగరాయపాలెంలో నిర్వహించే వైరాడివిజన్ 3వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని గన్నవరంలో తూము సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాంబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

ఎర్రుపాలెం: సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ సురేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కప్ క్రీడల్లో భాగంగా ఈనెల 7నుంచి నిర్వహించే పంచాయతీల క్రీడల్లో జీపీ కార్యదర్శులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహన్‌రావు, ఎంపీఈఓ శ్రీలక్ష్మి, ఏపీఓ వెంకటేశ్వర్లు, పీడీ మారాబత్తుల జమలయ్య పంచాయతీ కార్యదర్శులు ఏలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



వైరారూరల్: సీఎంకు పంపిస్తున్న లేఖలతో రైతులు

వైరారూరల్/తల్లాడ: మండలాల్లోని రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అధ్యక్షుడు మాదినేని రమేష్ తెలిపారు. శుక్రవారం రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా.. వైరా, తల్లాడ, మల్లవరం గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా రైతులకు 50శాతం కూడా రుణమాఫీ కాలేదని, వారందరూ సీఎంకు పోస్ట్ కార్డ్ ద్వారా తెలపాలన్నారు. రుణమాఫీ పూర్తయ్యే వరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, వెంకట్రావమ్మ, విజయలక్ష్మి, రైతు సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి, కృష్ణయ్య, రామలింగేశ్వరరావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి..

పెనుబల్లి: కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఏరుగట్ల పంచాయతీలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యను కలెక్టర్‌కు తెలిపినా స్థానిక సిబ్బంది ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహారావు, అధికార ప్రతినిధి మధుసూధన్‌రావు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వెంకటస్వామి, రాము పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల టైం స్కేల్ పెంచాలి

కారేపల్లి: దశాబ్దాలకాలంగా నామమాత్రపు వేతనంతో పని చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు టైం స్కేల్ పెంచాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బాలిన వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కారేపల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మండల పీఆర్‌యూటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ మండల కార్యదర్శి మంగీలాల్, మహిళా కార్యదర్శి అపర్ణ, జిల్లా కార్యదర్శి సెల్వరాజు, రాష్ట్ర కౌన్సిలర్ బాసు, మండల అసోసియేట్ అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి జాకీర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.